(P.T.O)



పురస్కార గ్రహీతలు గొల్లపూడి మారుతీరావు, వంగపండు ప్రసాదరావు, ఉషా బాలకృష్ణ, డాక్టర్ గుడారు జగదీష్, ఎం. మనోహరరెడ్డి, షాకీర్ మహ్మద్, కెప్టెన్ అన్నే దివ్య



గీతం వ్యవస్థాపకుడు మూర్తి తరపున పురస్కారం అందుకుంటున్న వైస్‌చైర్మన్ గంగాధర్

# అక్కినేని ప్రజల హృదయాల్లో నిలిచే ఉంటారు

- సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్
- ఘనంగా పురస్కారాల ప్రదానోత్సవం



వంగపండు ఆటాపాట

**ఏలూరు గ్రామీణ, ఏలూరు సాంస్కృతిక న్యూస్‌టుడే:** మానవతావాది, మహాజ్ఞాని అక్కినేని నాగేశ్వరరావు ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచే ఉంటారని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ అన్నారు. అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా ఆధ్వర్యంలో డాక్టర్ అక్కినేని నాలుగో అంతర్జాతీయ పురస్కార ప్రదానోత్సవ సభను ఏలూరులో ఓ ఫంక్షన్ హాలులో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా జస్టిస్ చలమేశ్వర్ విచ్చేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తోటకూర ప్రసాద్ మాట్లాడుతూ అక్కినేని నాగేశ్వరరావు సేవలు తరతరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ సందర్భంగా దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత కె. విశ్వనాథ్, గీతం విశ్వవిద్యాలయం వ్యవస్థాపకుడు మూర్తి తరపున ఆచార్య గంగాధర్, సినీనటుడు గొల్లపూడి మారుతీరావు, ప్రజావైద్యుడు గుడారు జగదీష్, జానపదకళాకారుడు వంగపండు ప్రసాదరావు, ఉషాగ్రూప్సు చైర్మన్ బాలకృష్ణ, సంఘ సేవకుడు ఎం. మనోహరరెడ్డి, అంధ మేధావి షాకీర్‌మహ్మద్, కెప్టెన్ అన్నే దివ్యలను తోటకూర ప్రసాద్, జస్టిస్ చలమేశ్వర్ తదితరులు ఘనంగా సత్కరించి పురస్కారాలు అందచేశారు. ఈ సందర్భంగా కె. విశ్వనాథ్ మాట్లాడుతూ అక్కినేనిని తాను దైవ సమానంగా భావిస్తానన్నారు. ఈ సందర్భంగా నంది అవార్డు గ్రహీత ఎస్వీ రామారావు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఆయన రూపొందించిన అక్కినేని జీవిత చరిత్ర డాక్యుమెంటరీని ప్రదర్శించారు. నృత్య కళాకారిణి అంబిక బృందం చేసిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. నాటక రంగ అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, చలన చిత్ర టీవీ రంగస్థల సంస్థ ఛైర్మన్ అంబికా కృష్ణ, జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్, ప్రభుత్వ విప్ చింతమనేని ప్రభాకర్, ఎమ్మెల్సీ రాము సూర్యారావు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి బుజ్జి, నగర మేయర్ షేక్ నూర్జహాన్, మాజీ మంత్రి కావూరి సాంబశివరావు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. సునీత పాల్గొన్నారు.



జస్టిస్ చలమేశ్వర్‌కు జ్ఞాపిక



అంబిక నృత్యం